RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.
సంపుటి: 16 | సంచిక : 49 | శుక్రవారం 29. 5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

# ఫ్యూచర్ సిటీ దేశానికే తలమానికం కానుంది

## మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు



- ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు.
- విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ



# పథకాలన్నింటికీ 'సమగ్ర సంక్షేమ కార్డు'..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే చోట లభించేలా ఒక విప్లవాత్మకమైన మార్పుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా 'సమగ్ర సంక్షేమ కార్డు' ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్. కె.రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి ఈ విషయంపై ఇవాళ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల డేటాను సేకరించేందుకు తక్షణమే అన్ని శాఖల నుంచి ఒక ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని, అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డు ఉండాలని సూచించారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

# సీఎం కుర్చీ దిగిన సిద్ధరామయ్య..

- డీకేతో లోక్‌భవన్‌కు వెళ్లి రాజీనామా
- అధిష్ఠానం ఆదేశాల మేరకే..
- అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ
- సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు
- పొరపాటుగా రాజకీయాల్లోకి వచ్చా..

# ఆ మాటకు మంత్రి పొంగులేటి కట్టుబడి ఉండాలి



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- "ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం
- 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా?

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని
- పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- బుధవారం రాత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష
- 57 లక్షల టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు
- ఇప్పటివరకు ప్రభుత్వం రూ.10,097 కోట్లు చెల్లించింది




# పవన్‌ను హైదరాబాద్‌లో.. అడ్డుకునే దమ్ముందా:



- ఆర్కే సాగర్ సవాల్
- 'మీరు చేసిన వ్యాఖ్యలను మీ ఇంట్లో వాళ్లకు చూపించండి.
- వాళ్లు హర్షిస్తే మేము తప్పు చేశామని ఒప్పుకుంటాం.
- మీరు మాట్లాడిన వీడియో మీరే చూసుకుని సిగ్గుపడండి.



# కాజీపేటలో ఐదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ

- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్
- రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200
- ఇంటర్‌సిటీ రైళ్లను తయారు
- ప్రతి రైలులో 20 కోచ్‌లు
- ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం.

# ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతాం

- కార్మిక, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
- బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను పక్కదారి పట్టిస్తూ భయాందోళనలకు గురి
- రైతులకు సరైన న్యాయం జరుగుతున్నప్పుడు ధర్నాలు ఎందుకు



# ఎకరం రూ.237 కోట్లు..

రాయదుర్గంలో రికార్డు ధర
సర్వే నంబర్ 83/1లో 6 ఎకరాల 29 గుంటలకు ఇంకా వేలం

# ఎన్టీఆర్ జయంతి..



ప్రముఖుల ఘన నివాళి
ఘాట్ వద్ద నివాళులర్పించిన జూనియర్ ఎన్టీఆర్

# ప్రైవేటు రంగానికి ఫైటర్ జెట్ ఛాన్స్!

- ఏఎమ్‌సీఏ అభివృద్ధికి కేంద్రం చరిత్రాత్మక నిర్ణయం
- టాటా, ఎల్‌అండ్‌టీ, భారత్ ఫోర్జ్ కన్సార్టియాలకు అవకాశం




**న్యూఢిల్లీ:** అత్యాధునిక యుద్ధ విమానాల తయారీలో స్వావలంబన దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. దేశీయంగా 5వ తరం అత్యాధునిక మధ్యశ్రేణి కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎమ్‌సీఏ) అభివృద్ధి కోసం తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థలకు అవకాశం కల్పిస్తూ కేంద్రం రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్‌ఎఫ్‌పీ) విడుదల చేసింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎల్‌అండ్‌టీ–బీఈఎల్–డైనమాటిక్ కన్సార్టియం, భారత్ ఫోర్జ్–బీఈఎమ్ఎల్–డాటా పాటర్న్స్ కన్సార్టియంలను మలిదశకు ఎంపిక చేసినట్లు సమాచారం. రూ.15 వేల కోట్ల విలువైన ఈ భారీ ప్రాజెక్టు దక్కించుకునే సంస్థలు ఐదు ప్రొటోటైప్ నమూనాలు, ఒక ప్రయోగాత్మక ఫైటర్ జెట్‌ను తయారు చేసే బాధ్యత చేపట్టనున్నాయి. ఫైటర్ జెట్ అభివృద్ధిని వేగవంతం చేయడం, రక్షణ రంగంలో విదేశీ ఆధారాన్ని తగ్గించడం లక్ష్యంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుకు అవసరమైన నిధులను పూర్తిగా కేంద్ర ప్రభుత్వం సమకూర్చనుంది. అయితే ఎంపికైన సంస్థలు ఎయిరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీఓలతో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో 650 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ అండ్ ఫ్లైట్ టెస్టింగ్ కాంప్లెక్స్‌లో ఏఎమ్‌సీఏ అభివృద్ధి చేపట్టనున్నారు. ఇప్పటికే 2025లో ఏడీఏ, డీఆర్‌డీఓ సంయుక్తంగా ఆసక్తిగల సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా మొత్తం ఏడు సంస్థలు స్పందించాయి. వాటిలో మూడు సంస్థలను మలిదశకు ఎంపిక చేశారు. ఎంపికైన సంస్థలు తమ బిడ్స్ సమర్పించేందుకు కేంద్రం మూడు నెలల గడువు ఇచ్చింది. వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రాజెక్టు కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యే అవకాశముందని రక్షణ వర్గాలు వెల్లడించాయి.



# అక్రమ వలసలపై ఉక్కుపాదం!

### చొరబాటుదారులతో జాతీయ భద్రతకు పెను సవాల్..

### జనాభా మార్పులపై అధ్యయనానికి అమిత్ షా ఉన్నత స్థాయి కమిటీ

## సరిహద్దుల్లో వలసదారుల క్యూ..

### డిటెన్షన్ సెంటర్ల ఏర్పాటుకు హోం శాఖ ఆదేశాలు

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలు, సరిహద్దుల గుండా జరుగుతున్న చొరబాట్లు జాతీయ భద్రతకు, ఆర్థిక వ్యవస్థకు మరియు సామాజిక సమతుల్యతకు పెను సవాలుగా మారాయి. ఈ నేపథ్యంలో అసాధారణ జనాభా మార్పులపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయగా, ఇటు పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపడం ప్రారంభించింది. అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులను ఏ విధంగానైతే నిర్దాక్షిణ్యంగా తరిమేసిందో.. ఇప్పుడు భారతదేశం కూడా అదే తరహా కఠినమైన చర్యలకు సిద్ధమైంది. దేశవ్యాప్తంగా అక్రమ వలసలు, ఇతర అసాధారణ కారణాల వల్ల జరుగుతున్న అసహజ జనాభా మార్పుల సరళిని అధ్యయనం చేసేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన వాగ్దానానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారతదేశ సార్వభౌమత్వానికి, జాతీయ భద్రతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు ఈ సమస్య ముప్పుగా మారడంతో కేంద్రం ఈ ముందడుగు వేసింది. ఈ ఉన్నత స్థాయి కమిటీకి సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నవోలేకర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో సభ్యులుగా మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, మరియు జనగణన కమిషనర్ ఉంటారు. హోంశాఖ సంయుక్త కార్యదర్శి ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఈ కమిటీ దేశవ్యాప్తంగా మత, సామాజికవర్గాల వారీగా చోటుచేసుకుంటున్న మార్పుల సరళిని సమగ్రంగా విశ్లేషించి, ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో లక్షలాది మంది విదేశీయుల ఓట్లను తొలగించిన నేపథ్యంలో ఈ కమిటీ నివేదిక అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

### బెంగాల్‌లో సువేందు అధికారి సర్కార్ కొరడా!

పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం అక్రమ వలసదారులను ఏరివేసే ప్రక్రియను ముమ్మరం చేసింది. గత మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుండి అక్రమంగా చొరబడిన వారు స్థానిక గుర్తింపు పత్రాలు పొంది ఇక్కడి వనరులను వాడుకుంటూ స్థానికులకే సవాల్ విసిరే స్థాయికి చేరారని, వారిపై విదేశీయుల చట్టం కిందే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. "గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి" అనే నినాదంతో బెంగాల్ సర్కార్ వేగంగా ముందుకు వెళ్తోంది. తమ ప్రభుత్వం మరింత కఠిన చర్యలు తీసుకునేలోపే అక్రమ చొరబాటుదారులు రాష్ట్రం విడిచి పారిపోవాలని సీఎం సువేందు అధికారి తీవ్రంగా హెచ్చరించారు. అసలు మనం వారికి ఆశ్రయం ఎందుకివ్వాలని, వారికోసం మన దేశ వనరులను ఎందుకు వృథా చేసుకోవాలని ఆయన ప్రశ్నించారు. ఈ చొరబాటుదారులేమైనా మన అల్లుళ్లా అంటూ తీవ్ర స్వరంతో నిలదీశారు. భారత్ నుండి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, వారిని తీసుకెళ్లడం ఆ దేశ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అలాగే చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైలుకు పంపవద్దని కూడా పోలీసులను ఆదేశించారు.

### డిటెన్షన్ సెంటర్లకు తరలింపు.. సరిహద్దుల్లో ఉత్కంఠ

రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడి నివసిస్తున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాలను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని పశ్చిమ బెంగాల్ హోం శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు పట్టుబడిన విదేశీయులు, దేశ బహిష్కరణకు గురైన వారు, జైలు శిక్ష ముగిసి స్వదేశానికి వెళ్లేందుకు ఎదురుచూస్తున్న విదేశీ ఖైదీలను తక్షణమే ఈ కేంద్రాలకు తరలించేందుకు ఆయా జిల్లాల్లో డిటెన్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించింది. బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున బంగ్లాదేశీయులు గుమిగూడిన దృశ్యాలు కనిపించాయి. కాగా, బెంగాల్ నుంచి పారిపోతున్న అక్రమ వలసదారులు బీహార్, అస్సాం వంటి పొరుగు రాష్ట్రాలలో లేదా హైదరాబాద్ వంటి నగరాలలో తలదాచుకోకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అలర్ట్ కావాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కూడా స్థానికంగా తిష్టవేసిన రోహింగ్యాలను గుర్తించి పంపించివేయాలని భద్రతా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# నీట్ పేపర్ లీక్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్!

### మహారాష్ట్రకు చెందిన డాక్టర్, కోచింగ్ ఫ్యాకల్టీ అదుపులోకి

### కేసులో అరెస్టుల సంఖ్య 13కు పెరిగింది

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ యూజీ–2026 ప్రశ్నపత్రాల లీక్ కేసులో సీబీఐ మరో ఇద్దరిని అరెస్టు చేసింది. మహారాష్ట్రకు చెందిన డాక్టర్ మనోజ్ శిరూరే, ప్రముఖ కోచింగ్ సెంటర్ ఫ్యాకల్టీ తేజస్ హర్షద్ కుమార్ షాలను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య 13కు చేరింది. సీబీఐ వివరాల ప్రకారం.. మనోజ్ శిరూరే లాతూర్‌లో వైద్యుడిగా పనిచేస్తున్నాడు. ఓ కోచింగ్ సెంటర్ యజమాని కుమారుడితో పాటు ముగ్గురు విద్యార్థులకు కెమిస్ట్రీ ప్రశ్నపత్రాలు లీక్ చేయడంలో కీలకపాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రశ్నపత్రాలను మరో నిందితుడు పి.వి. కులకర్ణి నుంచి అతడు పొందినట్లు దర్యాప్తులో తేలిందని అధికారులు తెలిపారు. మరో నిందితుడు తేజస్ హర్షద్ కుమార్ షా పూణేలోని ప్రముఖ కోచింగ్ సంస్థ 'డాక్టర్ అభంగ్ ప్రభు మెడికల్ అకాడమీ' (ఏపీఎంఏ)లో ఫిజిక్స్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నాడు. ఇప్పటికే కస్టడీలో ఉన్న మనీషా హవల్దార్ నుంచి ఫిజిక్స్ ప్రశ్నపత్రాలను పొందినట్లు సీబీఐ ఆరోపించింది. వీరిద్దరి పాత్రపై మరింత లోతుగా విచారణ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. కాగా, నీట్ పేపర్ లీక్ ఘటనపై సీబీఐ ఈ ఏడాది మే 12న కేసు నమోదు చేసింది. అనంతరం దేశవ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పూణే, లాతూర్, అహల్యానగర్ తదితర ప్రాంతాల్లో మొత్తం 49 చోట్ల సోదాలు నిర్వహించింది. ఈ కేసుకు సంబంధించి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సీబీఐ వెల్లడించింది.

# ఎస్ఐఆర్‌కు సుప్రీం గ్రీన్ సిగ్నల్!

### ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిలిపివేయలేమన్న ధర్మాసనం

### ఎన్నికల కమిషన్ అధికారాలకు అత్యున్నత న్యాయస్థానం మద్దతు

**న్యూఢిల్లీ:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు భారత అత్యున్నత న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సాధారణ ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు భిన్నంగా ఉందనే కారణంతో ఎస్ఐఆర్‌ను నిలిపివేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిహార్‌లో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థిస్తూ కీలక తీర్పు వెలువరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజా ప్రాతినిధ్య చట్టం–1950 ప్రకారం ఎస్ఐఆర్ నిర్వహించే పూర్తి అధికారాలు ఎన్నికల కమిషన్‌కు ఉన్నాయని స్పష్టం చేసింది. 'ఎస్ఐఆర్ ద్వారా సాధించాలనుకుంటున్న లక్ష్యానికి, స్వేచ్ఛాయుతం మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ అనే రాజ్యాంగబద్ధ లక్ష్యానికి ప్రత్యక్ష సంబంధం ఉంది. ఈ ప్రక్రియ ప్రస్తుతం అమల్లో ఉన్న ఎన్నికల చట్టాలను ఉల్లంఘించడం లేదు. పైగా ఆర్టికల్ 324 కింద ఎన్నికల కమిషన్‌కు రాజ్యాంగం కల్పించిన బాధ్యతలకు జీవం పోస్తోంది. ఎన్నికల కమిషన్ తన అధికారాలను అతిక్రమించిందని చెప్పలేం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కాగా, మే 30 నుంచి దేశంలోని 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో విడత, తుది దశ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం కానుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.




# అవసరమైతేనే బయటికి రండి

### పెరుగుతున్న ఎండలపై ప్రధాని హెచ్చరిక!

### డీహైడ్రేషన్ నుంచి జాగ్రత్తగా ఉండాలన్న మోదీ

### ఇళ్ల ముందు మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలి



**న్యూఢిల్లీ, మే 28** దేశవ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. అనేక రాష్ట్రాల్లో ఎండ తీవ్రత అధికంగా నమోదవుతోందని, దీని ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రధాని మోదీ చేసిన పోస్టులో ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీరు వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉండే మధ్యాహ్న సమయాల్లో అత్యవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని కోరారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించడం గొప్ప సేవ అని పేర్కొన్న ప్రధాని.. ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు. ఇతరులకు నీరు అందిస్తూ సేవ చేస్తున్న వారిని అభినందిస్తున్నానని తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని ప్రధాని సూచించారు. ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే వడదెబ్బ వంటి ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని మోదీ పేర్కొన్నారు.



# అనంతుని ఆభరణాలు మాయం!

### పద్మనాభస్వామి ఆలయంలో కలకలం

**తిరువనంతపురం, మే 28** శ్రీ పద్మనాభస్వామి ఆలయంలో బంగారం, వజ్రాల ఆభరణాలు అదృశ్యమైన ఘటన సంచలనంగా మారింది. ఈ విషయాన్ని కేరళ డీజీపీ హోంశాఖకు సమర్పించిన నివేదికలో వెల్లడించారు. నివేదిక ప్రకారం సుమారు 78 గ్రాముల బంగారు, వజ్రాల ఆభరణాలు కనిపించకుండా పోయాయి. వాటిలో 'వైరమ్ నామం' అనే వజ్రాభరణం కూడా ఉంది. మరమ్మతుల కోసం బయటకు తీసుకెళ్లిన ఈ ఆభరణాన్ని తిరిగి ఆలయానికి తీసుకురాలేదని పేర్కొన్నారు. అలాగే బంగారు దీపం కూడా అదృశ్యమైనట్లు సమాచారం. ఆలయ భద్రతలో లోపాలపై డీజీపీ ఆందోళన వ్యక్తం చేస్తూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విలువైన ఆభరణాలను సురక్షిత ఖజానాల్లో భద్రపరచాలని, కఠిన తనిఖీలు చేపట్టాలని నివేదికలో పేర్కొన్నారు. ఇదిలావుంటే స్వామివారి ఆభరణాలు మాయం కావడంపై భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం

- రైతులు నష్టపోకుండా ప్రత్యేక చర్యలు.
- కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా ధాన్యం సేకరణ.
- రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ములుగు, మే28 (తెలంగాణ వాణి)**
అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ధాన్యం తడిసిన పరిస్థితులు నెలకొన్నప్పటికీ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వేగంగా కొనుగోళ్లు నిర్వహిస్తోందని తెలిపారు.ములుగు జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడా అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిసిన పరిస్థితులు నమోదు కాలేదని స్పష్టం చేశారు.
రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. అనుకొని పరిస్థితుల వర్షాలతో ధాన్యం తడిసినా,నిబంధనల ప్రకారం పరిశీలించి కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు తడిసిన ధాన్యాన్ని కూడా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పరిశీలించి కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం రైతులకు అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 76వేల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం కొనుగోలు చేయగా,రైతుల ఖాతాల్లో కనీస మద్దతు ధర కింద రూ. 141కోట్ల పైగా జమ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా 9వేలకు పైగా రైతులు లబ్ధి పొందినట్లు తెలిపారు.అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతోందన్నారు. అవసరమైన చోట టార్పాలిన్లు,నిల్వ సదుపాయాలు, వేగవంతమైన రవాణా ఏర్పాట్లు కల్పిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు ప్రొక్యూర్‌మెంట్‌కు సంబంధించిన అన్ని ఏజెన్సీలు,సంబంధిత శాఖల అధికారులు,డీఆర్డీఓలు,డీసీఓలు,జీసీసీ ప్రతినిధులు,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వర్షాలు వచ్చే పరిస్థితుల్లో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యానికి వర్షం వల్ల ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన చోట టార్పాలిన్లతో కప్పి భద్రపరచాలని సూచించినట్లు పేర్కొన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రైతులు సమీప కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు ధాన్యం కొనుగోలులో సమస్యలు, సందేహాల పరిష్కారం కోసం జిల్లా సివిల్ సప్లయ్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్/కంట్రోల్ రూం నంబర్ 9347416178ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు..

# ఇల్లంతకుంట మార్కెట్ యార్డును సందర్శించిన ఎమ్మెల్యే

## రైతుల సమస్యలు తెలుసుకుని అధికారులకు కీలక ఆదేశాలు



**ఇల్లంతకుంట:మే 28 (తెలంగాణ వాణి)**
మానకొండూర్ నియోజక వర్గంలోని ఇల్లంతకుంట మార్కెట్ యార్డును మానకొం డూర్ నియోజకవర్గ శాసన సభ్యులు ఌ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,సన్‌ఫ్లవర్ సాగు పురోగతి తదితర అంశాలపై రైతులతో చర్చించారు.మార్కెట్ యార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు రైతులు, స్థానిక నాయకులు,కార్యకర్త లు ఘన స్వాగతం పలికారు. అనంతరం మార్కెట్ యార్డు లో ధాన్యం నిల్వలు,తూకం ప్రక్రియ,కొనుగోలు కేంద్రాల నిర్వహణను ఆయన స్వయంగా పరిశీలించారు. రైతులతో కలిసి ధాన్యం సంచుల వద్దకు వెళ్లి నాణ్యత, కొనుగోలు విధానం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం విక్రయ సమయంలో ఎదురవుతున్న ఇబ్బందుల ను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.ముఖ్యంగా కొను గోలు ప్రక్రియలో జాప్యం, తూకం సమస్యలు,చెల్లింపు ల ఆలస్యం వంటి అంశాలను వివరించారు.రైతుల బాధల ను ఓపికగా విన్న ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారు లతో మాట్లాడి ప్రభుత్వం తరపున కొనుగోళ్లు సక్రమం గా జరిగేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుం డా కొనుగోలు ప్రక్రియ పారద ర్శకంగా నిర్వహించాలని సూచించారు.అలాగే సన్‌ఫ్లవర్ సాగు చేస్తున్న రైతులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి పంట పురోగతి,మార్కెట్ పరిస్థితులు,లాభనష్టాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఆర్థికంగా బలపడేం దుకు ప్రభుత్వం అన్ని విధా లుగా అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ రైతులు పండించిన ప్రతి గింజకు గౌరవం దక్కేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు దేశానికి వెన్నెముక అని పేర్కొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలో పేతానికి రైతు అభివృద్ధి అత్యంత ముఖ్యమని అన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారా నికి ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య, ఉట్కూరి రమణ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు,రైతు నాయకులు,మార్కెట్ యార్డు ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానకొండూర్ దర్గాలో ఘనంగా బక్రీద్ వేడుకలు

## ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

## డా.కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, మే 28 (తెలంగాణ వాణి)**
మాన కొండూర్ మండల కేంద్రంలోని దర్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబ డ్డాయి.ఈ వేడుకల్లో మానకొం డూర్ నియోజకవర్గ శాసన సభ్యులు ఌ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దర్గాకు చేరు కున్న ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకు ముస్లిం మత పెద్దలు,స్థానిక నాయకు లు,యువకులు ఘన స్వాగ తం పలికారు.అనంతరం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఆయన దేశంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.త్యాగానికి ప్రతీక బక్రీద్ అని పేర్కొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం,ప్రేమ,మానవత్వం, సోదరభావానికి ప్రతీక అని అన్నారు.అన్ని మతాల పండుగలు మన సంస్కృతి లో ఐక్యతకు ప్రతిబింబమని, పరస్పర గౌరవ భావనతో సమాజం ముందుకు సాగాల ని సూచించారు.ప్రజల మధ్య సోదరభావం పెంపొందించ డంలో ఇటువంటి పండుగలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు.బక్రీద్ సందర్భంగా మానకొం డూర్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరు లకు "ఈద్ ముబారక్" తెలియజేసిన ఎమ్మెల్యే, ముస్లిం సోదరులు శాంతి, సామరస్యాలకు ప్రతీకలుగా నిలుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియా డారు.బక్రీద్ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందాలు నింపాలని,ఆయురారో గ్యాలు, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు.అలాగే ప్రభుత్వం అన్ని వర్గా ల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని,మైనార్టీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధా న్యత ఇస్తోందని ఎమ్మెల్యే వివరించారు.ముస్లిం సోదరులు విద్య,ఉపాధి రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ యువత మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు.సమాజంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారం,ఐక్యతతో ముందు కు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు.అనంతరం ముస్లీం పెద్దలు,



యువకులతో కలిసి పరస్పరం అలయ్ బలయ్ తీసుకుంటూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. దర్గాలో భక్తులతో కలిసి ఎమ్మెల్యే ఆప్యాయంగా ముచ్చటించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మానకొం దూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధ్యావ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,పార్టీ నాయకులు ఇర్ఫాన్,మడుపు ప్రేమ్ కుమార్,నరేష్,కోండ్ర సురేష్,శంకర్,ఆర్ శ్రీనివాస్ రెడ్డి,బుర్ర శ్రీధర్,కనకం అశోక్, సహదేవ్ తోపాటు ముస్లీం పెద్దలు,యువ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొ న్నారు.




# బ్లాక్ బెల్ట్ సాధించిన కరాటే విద్యార్థులను అభినందించిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట, మే 28 (తెలంగాణ వాణి ప్రతినిది)**
కరాటే రంగంలో ప్రతిభ చాటి బ్లాక్ బెల్ట్ సాధించిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని కృష్ణ గోకులం స్కూల్ ఆవరణలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ సీనియర్ కరాటే మాస్టర్ అశోక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న పలువురు విద్యార్థులు కరాటే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రతిష్టాత్మక 'బ్లాక్ బెల్ట్'ను సొంతం చేసుకున్నారు. ?కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన రిత్విక్ అద్వైత్, రాజేశ్వరి, స్రవంతి, శివ శంకర్, అఖిల్, భవిష్ నాయుడు, అభిరామ్, అర్జున, లావణ్య, భీమేష్ లను తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారు విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ మరియు సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో రాణించడం ద్వారా మానసిక, శారీరక దృఢత్వం లభిస్తుందని, భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, స్థానిక కరాటే మాస్టర్ అశోక్, మాస్టర్ శివకుమార్ యాదవ్, బాలరాజ్ (కానిస్టేబుల్), ఎం అశోక్ లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టిఆర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వెంకట్రావు, భద్రాచలం సర్పంచ్ కృష్ణ



**భద్రాచలం మే 28 (తెలంగాణ వాణి)**
భద్రాచలం కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా స్థానిక రాజకీయ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. భద్రాచలం నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవాంజలి అర్పించారు. భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఇతర నాయకులకు కూడా విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. డాక్టర్ తెల్లం మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తారకరావు ప్రతి పేద కుటుంబానికి మద్దతుగా నిలచిన రాజనీతిక నేతగా గుర్తుచేశారు. ముఖ్యంగా పేదవారికి రోజువారీ అవసరాలను తగ్గించే విధంగా రేషన్ బియ్యం కిలో రెండు రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టి ఆయన ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారని చెప్పారు. స్వర్గీయ తారకరావు చేపట్టిన ఇతర సామాజిక సేవలు, ప్రజాసేవా కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి చర్యలను కూడా డాక్టర్ తెల్లం గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నేతలు రత్నం రమాకాంత్, నర్రా రాము, అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, దుద్దుకూరి సాయిబాబా, అలాగే యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట్ పాల్గొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, పలు ప్రజాప్రతినిధులు, యువనాయకులు హాజరయ్యారు.

# ఇంద్రేశం ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల మంజూరు




**పటాన్ చెరు, మే 28, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
మండల పరిధి లోని ఇంద్రేశం ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ తరగతుల మంజూరు లో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండల పరిధిలోని ఇంద్రేశం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ పై ముందస్తు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... పేద పిల్లల చదువు పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు తగినంతగా లేని కారణంగా తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు చెల్లించి, ఆర్థిక ఇబ్బందుల కు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఇంద్రేశం మున్సిపాలిటీ లో నివసిస్తున్న 4 సంవత్సరాలు నిండిన చిన్నారులకు ఉచితంగా ప్రీ ప్రైమరీ విద్య అందడం పట్ల తల్లిదండులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్రం ప్రకటించిన ఎంఎస్పీ ఉత్తర్వుల ప్రతుల దగ్ధం

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం గిట్టుబాటు ధర ఇవ్వాలని ఏఐకేఎంఎస్ డిమాండ్



**టేకులపల్లి,మే 28 (తెలంగాణ వాణి)**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 14 రకాల ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదని, ఇది దేశ రైతాంగాన్ని వంచించడమేనని రైతు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం)ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ఎంఎస్పీ ఆర్డర్ ప్రతులను వివిధ రైతు సంఘాల నాయకులు ఉమ్మడిగా దగ్ధం చేశారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)మండల అధ్యక్షులు గుగులోత్ రామచంద్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ మాట్లాడుతూ...ఎన్నికల ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అనుగుణంగా కనీస మద్దతు ధర ప్రకటించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.దేశంలో విత్తనాలు,ఎరువులు,పురుగుల మందులు,పెట్రోల్,డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతుంటే,దానికి అనుగుణంగా కాకుండా ప్రభుత్వం ప్రకటించిన అరకొర ధరలు"గొర్రె తోక బెత్తెడు"చందంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిన తరుణంలో ఈ ధరలతో రైతులు మరింత అప్పులపాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 27 నుండి 31 వరకు మండలంలోని ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మద్దతు ధర ఆర్డర్ కాపీలను తగులబెట్టి,నిరసనలు తెలపాలని వారు రైతాంగానికి పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు బానోత్ వెంకట రామ్,ఆంగోత్ బాలు,మహిళా సంఘం మండల అధ్యక్షురాలు గుగులోత్ సోని తదితర ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడదెబ్బ మృతునికి 4 లక్షల నష్టపరిహారం వెంటనే అందించాలి

## సిపిఐ(ఎమ్ఎల్) పార్టీ డిమాండ్



**చర్ల, మే 28 (తెలంగాణ వాణి)**
చర్లకు చెందిన కమ్మినేని శ్రీనివాసరావు వయస్సు సుమారు 60 సంవత్సరాలు గత 40 సంవత్సరాలగా ఊరూర తిరిగి చిత్తుకాగితాలు, పాత సామాన్లు అమ్మడం ద్వారా భార్య-పిల్లల ను పోషించుకుంటున్నాడు. ఈ బుధవారం తీవ్ర ఎండకు గాను ఆయనకు వడదెబ్బ తగిలి తీవ్రమైన అనారోగ్యంతో మరణించారని కుటుంబస్థులు తెలిపారు. అతని మరణంతో భార్య, ఇద్దరు కొడుకులు తీవ్ర ఆర్థిక, మానసిక సంక్షోభంలో పడడంతో ఆ కుటుంబానికి తక్షణం సహాయం అందించాలని సిపిఐ(ఎమ్?ఎల్) న్యూ డెమోక్రసీ భద్రాచలం డివీజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ ఈ ఘటనపై విచారాన్ని వ్యక్తం చేశారు. ఆయన విజ్ఞప్తి ప్రకారం రెగ్యులర్ పంచనామా నమోదు చేసి పోస్ట్‌మార్టం నిర్వహించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కుటుంబానికి 4 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా (నష్టపరిహారం) వెంటనే అందేలా చూడాలని అధికారులను కోరారు. అదనంగా కుటుంబ స్థిరీకరణకు "ఇందిరమ్మ ఇల్లు" పథకంలోని ఓ ఇల్లు, ఆ కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి న్యూ డెమోక్రసీ పార్టీ సహాయమందించేందుకు ముందుకు వస్తుందని ప్రకటించింది.

# దోమల నియంత్రణ కృషి చేయాలి మాజీ కార్పొరేటర్ జగన్



**కుత్బుల్లాపూర్, మే 28 (తెలంగాణ వాణి)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్ రింగ్ బస్తి.లో , పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ , జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం , స్థానిక .మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అనంతరం మాజీకార్పొరేటర్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, దోమల, నియంత్రణను తొలగించాలంటే వారానికి ఒకసారి ఇంట్లో డ్రంబులు, బిందెలు, బకెట్లు, పాత టైర్లు, కూలర్లు, తదితర వాటిల్లో నీటి నిలువ ఉండకుండా చూసుకోవాలని ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో ఎండమాలజీ సూపర్వైజర్ మల్లేష్, సీనియర్ నాయకులు పాపుల్ గౌడ్, మల్లారెడ్డి వెంకటేష్, , శ్రవణ్. జేమ్స్. భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు ఫోటోతో తల్లి పుష్కర స్నానం



**మహదేవపూర్ మే 28 తెలంగాణ వాణి**
కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం మాతృ మూర్తి 2 సంవత్సరాలు క్రితం. మరణించిన తన కుమారుడి ఫోటో చేతబట్టి పుష్కర స్నానం ఆచరించారు. వివరాలలోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బేతాళగడ్డ గ్రామానికి చెందిన గంగిశెట్టి పద్మావతి (45) తన కూతురు ఝాన్సీతో కలిసి సరస్వతి ఘాట్‌కు విచ్చేసి పుష్కర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా ఆమె గత రెండు సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన తన కుమారుడు గంగిశెట్టి మహేష్ ఫోటోను చేతబట్టి పుష్కర స్నానం చేశారు.

## ప్రజల సౌకర్యార్థం ఎక్స్ రే మిషన్ ప్రారంభం:జిల్లా కలెక్టర్



**మంచిర్యాల,మే 28 (తెలంగాణ వాణి):**
జిల్లా ప్రజల సౌకర్యార్థం 2వ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ అనిత తో కలిసి ఎక్స్ రే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా వైద్య-ఆరోగ్యశాఖ ద్వారా 23 లక్షల రూపాయల విలువ గల 2వ డిజిటల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా క్షయవ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నగర పాలక సంస్థ పరిధిలోని మారుమూల ప్రాంతాలలో క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఈ మిషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా॥ సుధాకర్ నాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, టి.బి. సమన్వయకర్త సురేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాస ఉత్సవములు




**ఆదిలాబాద్, మే : 28 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
బాల్యం నుంచే విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు, రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక చావర అకాడమీ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన "ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్"ను సమ్మర్ క్యాంప్‌లో పాల్గొంటున్న విద్యార్థులు గత రెండు రోజులుగా సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంవీఐ విద్యాధర రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతా నియమాలను అలవరుచుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాధాన్యత, జీబ్రా క్రాసింగ్ వినియోగం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం వంటి ప్రాథమిక అంశాలను విద్యార్థులు ప్రాక్టికల్‌గా తెలుసుకునేందుకు ఈ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్క్ ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. విద్యాశాఖ సెక్టోరల్ అధికారి ఉష్కం తిరుపతి మాట్లాడుతూ, పుస్తక పరమైన జ్ఞానంతో పాటు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిస్తాయని అన్నారు. సమ్మర్ క్యాంప్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్శన కార్యక్రమంలో చావర అకాడమీ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, రవాణా శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు



**మందమర్రి మే 28 (తెలంగాణ వాణి విలేకరి)**
బక్రీద్ పండుగను పురస్క రించుకొని గురువారం మందమర్రి పట్టణంలో పండగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనం గా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా మందమర్రి మార్కెట్ లోని ఆగ్ర (మాస్జిద్ )ఈద్ గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యే క ప్రార్ధనలు చేసి ఒకరి కొకరు అలింగనం చేసు కొని పండుగ శుభాకాంక్ష లు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఇమామ, అజాం అలీ మాట్లాడుతు ఈ పండుగ సమాజంలో ప్రేమ, శాంతి, మహమ్మద్ ప్రవక్త భోధించారని అన్నారు. అల్లా దీవెనల తో సమస్త మాన వులంద రూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్ధ నలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఫక్రుల్ హుదా ఎండి. కబీరుద్దీన్ హాఫీ జుద్దీన్, ఖాసీం, అజారు ద్దీన్, చాంద్ పాషా, సర్వర్, మజారుద్దీన్, నజీమ్, హనీఫ్,బబ్లు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర భారీ వాహనాల దొంగల ముఠా అరెస్ట్

- తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో భారీ వాహనాల చోరీలకు పాల్పడిన ముఠా.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్, మే : 28 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
హైవేలపై నిర్మానుష్య ప్రదేశాలలో పార్క్ చేసిన భారీ వాణిజ్య వాహనాలను లక్ష్యంగా చేసుకొని అంతర్రాష్ట్ర స్థాయిలో చోరీలకు పాల్పడుతున్న ఒక భారీ వాహనాల దొంగల ముఠాను మావల పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.

**నిందితుల వివరాలు:**
1. సలీం, తండ్రి సెహిద్, వయస్సు 36 సంవత్సరాలు, ట్రక్ డ్రైవర్, పల్వాల్ జిల్లా, హర్యానా రాష్ట్రం.
2. నఫీస్ ఖాన్, తండ్రి ఝుద్మాల్, వయస్సు 37 సంవత్సరాలు, ట్రక్ డ్రైవర్, మేవాత్ జిల్లా, హర్యానా రాష్ట్రం.
3. ఇంతాజ్ హుస్సేన్ అలియాస్ ఇంతియాజ్, తండ్రి ఖుర్షీద్, వయస్సు 28 సంవత్సరాలు, మెకానిక్, భరత్‌పూర్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.

తో పాటుగా మరో ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేర పద్ధతి:
ఈ ముఠా తెల్లటి టయోటా ఎటియోస్ కారులో వివిధ రాష్ట్రాల్లో సంచరిస్తూ, హైవేలు మరియు పెట్రోల్ బంకుల వద్ద పార్క్ చేసిన భారీ వాహనాలను గుర్తించి వాటి తలుపుల గ్లాస్ పగులగొట్టి, స్టీరింగ్ లాక్ విరగదీసి, ఇగ్నిషన్ వైరింగ్ కట్ చేసి వాహనాలను దొంగిలించేవారని తెలిపారు. ఈ ముఠా ఐషర్, టిప్పర్ వంటి భారీ వాహనాలను దొంగిలించి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు తరలించి విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. దొంగిలించిన వాహనాలను ఈ రాష్ట్రాలకు తరలించి వాహనాన్ని ఒక్కరోజులో పూర్తిగా విడిభాగాలుగా విడగొట్టి ఒక్కొక్క భాగాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లుగా వివరించారు.
గత రాత్రి మావల బైపాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులు ప్రయాణిస్తున్న టయోటా ఎటియోస్ కారును పోలీసులు అనుమానంతో ఆపగా పరారయ్యేందుకు ప్రయత్నించారు. వెంటనే వెంబడించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.
నిందితుల వద్ద నుండి
- టయోటా ఎటియోస్ కారు
- 3 సెల్ ఫోన్లు

స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.
ఈ కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన సైబర్ సెల్, సాంకేతిక బృందం, ఆదిలాబాద్ రూరల్, మావల పోలీస్ స్టేషన్, సిసిఎస్, సిబ్బంది మరియు మధ్యప్రదేశ్ పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సిఐ బి డి ప్రేమ్ కుమార్, డబ్ల్యూ పిఎస్ ఇన్స్పెక్టర్ కె ఫణిదర్, రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్,ఎస్ఐ శ్రీకాంత్, ఐటి కోర్ ఆర్ఎస్ఐ గోపి కృష్ణ,1 టౌన్ పీసీ నరేష్, సైబర్ సెల్ పీసీ త్రిశూల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక్ దామోదర్ సావార్కర్ జయంతి వేడుకలు



**మందమర్రి మే 28 (తెలంగాణ వాణి విలేకరి)**
స్వాతంత్ర్య సమర యోధులు వినాయక్ దామోదర్ సావర్కర్ (వీర్ సావర్కర్)143వ, జయం తి ని పురస్కరించుకొని గురువారం మాజీ ఆర్మీ జవాన్ సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హల్, రాణి పీవ్ హాల్ దంపతులు తన నివాసం లో వీర్ సావర్కర్ జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వినాయక్ దామోదర్ సావర్కర్ ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయో ధుడని,లండన్ లో బారి స్టర్ చదువుకుంటూ ఇండియా హౌస్ ద్వారా విప్లవకారులను సంఘ టితం చేశారని అన్నారు. నాసిక్ కలెక్టర్ జాక్సన్ హత్య కేసులో సంబంధం ఉందనే ఆరోపణలతో సావర్కర్‌ను బ్రిటిష్ ప్రభుత్వం 1910లో అరెస్ట్ చేసి, 50 సంవత్సరాలు యావజ్జీవ శిక్ష విధించింద ని అన్నారు.బ్రిటిష్ ప్రభు త్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం నిర్వహించి, అండమాన్ సెల్యులార్ జైలులో 12 సంవత్సరాలు జైలు జీవితం అనుభవించా రని అన్నారు. అంటరానితనం నిర్మూలనకు కుల వ్యవస్థ కు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నడిపారని, జీవితాంతం దేశం కోసం పరితపించిన పోరాట యోధుడుసావార్కర్ అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒకరు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిహెచ్. రమేష్, సిహెచ్, మహేంద ర్, రాజు,శంకర్,డి.తిరు పతి,రోజా,సుశీల,లక్ష్మి, చంద్రకళ,నిర్మల, రజిత, శ్రీజల పాల్గొన్నారు.

## యువతను తప్పుదోవ పట్టించేందుకే బాల్కసుమన్ విద్వేషకర వ్యాఖ్యలు



**మందమర్రి మే 28 (తెలంగాణ వాణి విలేకరి)**
నియోజక వర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి రాష్ట్ర యువతకు విదేశాలలో ఉపాధి కల్పించేందుకు పాటు పడుతుంటే చెన్నూ రు నియోజక వర్గంలోని నిరుద్యోగ యువతను మిలిటెంట్ లుగా మార్చి తప్పు దోవ పట్టించేందుకే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కుట్రలు చేస్తున్నా డని కాంగ్రెస్ పట్టణ అధ్య క్షులు మంద తిరుమల్ రెడ్డి, జిల్లా ఎస్ సి సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్,మాజీ పట్టణ అధ్యక్షులు నోము ల ఉపేందర్ గౌడ్,అధికార ప్రతినిధి సట్ల సంతోష్ లు పేర్కొన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ సమావేశం లో వారు మాట్లాడుతూ తెలంగాణ కు తలమానిక మైన సింగరేణి మనుగడ కోసం కార్మికుల సమస్యల కోసం గత ప్రభుత్వం చేసింది ఏమిలేదని, కార్మి కుల ఉపా ది కల్ప తరువు అయిన సింగరేణి కార్యల యాలను తగులబెట్టాలని పిలునివ్వడం కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడడమేనని అన్నారు.ని యోజకవర్గంలో జరిగే అభివృద్దిని చూసి ఓర్వ లేక బాల్క సుమన్ మతి భ్రమించి మాట్లాడుతున్నా డని మండిపడ్డారు. రాజ్యాంగ విరుద్దంగా రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చేసి ఇక్కడి ప్రజలను తప్పుదో వ పట్టించాలనే కుట్రలను ఇక్కడి ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఇలాంటి ఆహంకార పూరిత వ్యాఖ్యలు చేస్తేనే గత ఎన్నికలలో ఓడించారని అన్నారు. తెలంగాణలో మిలిటెంట్ దాడులు చేస్తేనే ప్రజలలో గుర్తింపు వస్తదని బిఆర్ఎస్, టీబీజి కెఎస్ నాయకులను రెచ్చ గొట్టే విధంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యల పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. కేటీఆర్,కేసీఆర్ సూచన లతోనే బాల్క సుమన్ దాడులకు పాల్పడేలా కార్యకర్తలను రెచ్చ గొట్టు తున్నారని ఆరోపించారు. చెన్నూరు నియోజక వర్గంలో బిఆర్ఎస్ హయంలో బాల్క సుమన్ అభివృద్ధి పనులకు ఆర్భా టాలతో శిల ఫలకాలు వేసి ప్రజలను మభ్యపెట్టా రని ఆరోపించారు. చెన్నూ రు నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న మంత్రి వివేక్ వెంకట స్వామి పై కక్ష్య సాధింపు చర్యలకు బాల్క సుమన్ పాల్పడుతున్నాడని మండి పడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్య లపై చట్టరీత్య చర్యలు తీయనుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం రజిని,సొత్కు ఉదయ్, నేరువట్ల శ్రీనివాస్, ఎండీ. పాషా,వీరన్న,బండి శంకర్,బేర వేణు గోపాల్, వనం నర్సయ్య,దుర్గం ప్రభాకర్, కొలిపాక సదానందం,బత్తుల సరిత,రాధ, సమత,ఎర్ర రాజు, తుంగపిండి శంకర్, ఆడెపు వేణు,సామెల్, మధు, సంపత్,రవి, రామ్,గాదె రాములు నామిని ముత్తయ్య, రాజేష్, రాయబారపు కిరణ్,సంజీవ్,చిప్పకుర్తి శశిధర్,మూడరపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా భైంసా పట్టణంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు



**నిర్మల్ - భైంసా: మే 28 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఈద్గా వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్తును నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ తరపున విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తుగా ఇరు వర్గాల ప్రజలతో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న పుకార్లు,అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకునేలా అన్ని రకాల కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల,భైంసా ఏఎస్పీ సాయి కిరణ్,ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్,సాయి కుమార్,ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మిక సహాయ కమీషనర్ దుర్గం క్రాంతికి ఘన సన్మానం

**మందమర్రి మే 28 (తెలంగాణ వాణి విలేకరి)**
తెలంగాణ గ్రూప్ వన్ లో 552 ర్యాంకు సాధించి మంచిర్యాల కార్మిక సహాయ కమిషనర్ గా నియమితులైన దుర్గం క్రాంతి ని గురువారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి. అబ్బాస్,బర్ల సదానందం, ఓద్దం సాగర్ బాబు, ఎండి. మజార్, సలావు ద్దీన్, నోముల శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుని ఆత్మహత్య

**లక్షట్ పేట మే 28 (తెలంగాణ వాణి)**



లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి అజయ్ అనే 19 సంవత్సరాల యువకుడు కిడ్నీ సమస్యతో బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. మృతుడు గత తొమ్మిది నెలల నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చూపించి మందులు వాడిన నయం కాలేదు. ఈనెల 26న కిడ్నీ సమస్య ఎక్కువ కావడంతో ఆ నొప్పి భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పంటకు కొట్టే పురుగుల మందు తాగి తన బాబాయి అయిన లింగంపల్లి వెంకటేష్ కు విషయం చెప్పగా అతను మృతుని అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉన్న మృతుని తల్లికి ఫోన్ చేసి చెప్పగా వాళ్ళందరూ కలిసి చికిత్స నిమిత్తం లక్షట్ పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మంచి ర్యాల నుండి కరీంనగర్ ఆస్పత్రికి అక్కడి నుండి హైదరాబాద్ యశోద ఆసుపత్రి తరలించగా అక్కడి వైద్యులుపరీక్షించి చనిపోయినట్లు చెప్పారు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదు మృతుని తండ్రి గత కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయాడు. మృతుడి తల్లి లింగంపల్లి సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**మంచిర్యాల, మే 28 (తెలంగాణ వాణి):**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103 వ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో లక్ష్మీ టాకీస్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు, స్వీట్స్, 200 లీటర్లు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎన్టీఆర్ చలనచిత్ర రంగంలో ఆయన నటన విశ్వరూపం, రాజకీయంగా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పాలన సంస్కరణలు తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపచేశారని సంఘం పెద్దలు వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు 20వ వార్డు కార్పొరేటర్ గంగవరపు వెంకటేశ్వర్లు, కమ్మ సేవా సమితి అధ్యక్షులు గంగవరపు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి, కోగంటి విశ్వేశ్వరరావు, కోశాధికారి గద్దె శ్రీనివాస్, ప్రధాన సలహాదారులు, సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర సావర్కర్ జయంతి నిర్వహించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్



**నిర్మల్ - భైంసా: మే 28(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని భైంసా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో స్వాతంత్ర్య సమరయోధుడు వీర వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పాటిల్ సావర్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సావర్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశం కోసం ఆయన పడిన కష్టాలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. యువత సావర్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## పురుగుల మందు తాగి మహిళ మృతి

**లక్షెట్టిపేట్ మే 28 (తెలంగాణ వాణి).**



లక్షట్ పేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలకు చెందిన మేడి దేవమ్మ అనే 50 సంవత్సరాల మహిళ బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. మృతురాలి భర్త మేడి బుచ్చయ్యకు రెండు సంవత్సరాల క్రితం పక్షవాతం రాగా అతను మంచానికి పరిమితమయ్యాడు. అతనిని ఆసుపత్రిలో చూపించి మందులు వాడిన నయం కాకపోవడంతో మృతురాలు మానసికంగా కృంగిపోయింది. బుధవారం రాత్రి మనస్థాపంతో పురుగుల మందు తాగి కుటుంబ సభ్యులకు చెప్పగా వారు లక్షట్టిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగ చికిత్స పొందుతూ చనిపోయింది. మృతురాలికి భర్త, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. పెద్ద కుమారుడు మేడి సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## ధాన్యం తడిసినా కొంటాం

- **జిల్లా కలెక్టర్ అంకిత్**
- **మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యమైతే చర్యలు**
- **రవాణా సమస్యల పరిష్కారానికి శాఖల సమన్వయం**



**కొత్తగూడెం, మే 28 (తెలంగాణ వాణి)**
ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమిస్తూ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రవాణా, రెవెన్యూ శాఖల సమన్వయంతో అన్ని రకాల వాహనాలను ధాన్యం రవాణాకు వినియోగిస్తున్నామని, ప్రతి రైస్ మిల్లుకు ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను నియమించి, అదనపు హమాలీలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుత అకాల వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక అలర్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసిందని తెలిపారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసినా రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని వెంటనే గుర్తించి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వమని స్పష్టం చేశారు.రెవెన్యూ, సివిల్ సప్లై, రవాణా శాఖలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

## మేదర బస్తీలో నీటి కష్టాలకు చెక్

**53వ డివిజన్‌లో బోర్‌వెల్ ప్రారంభం**



**కొత్తగూడెం, మే 28 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, స్థానిక 53వ డివిజన్ కార్పొరేటర్ బండి నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం మేదర బస్తీలో బోర్‌వెల్ వేయించారు.డివిజన్ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చేపట్టిన ఈ చర్యతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బోర్‌వెల్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు డివిజన్ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా పెద్దలు రాధాకృష్ణ, సత్రం వెంకన్న, తిరుపతిరావు, బొల్లం రాజేందర్, ఆటో రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా క్రీడాపోటీలు



**కొత్తగూడెం సింగరేణి మే 28 (తెలంగాణ వాణి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం కార్యాలయం 3 ఇంక్లైన్ లేడీస్ క్లబ్ లో మహిళలకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఓ టు జీఎం కోటిరెడ్డి హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది.ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు జూన్ 2వ తేదీన రుద్రంపూర్ ప్రగతి వనం నందు నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేయబడునని ఈ సందర్భంగా ఎస్ ఓ టు జీఎం కోటిరెడ్డి తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏజీఎం( ఫైనాన్స్) బీభత్సా, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి,( డి వై పి ఎం) హరీష్ , వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, సీనియర్ పి.ఓ. మజ్జి మురళీ, సేవకో-ఆర్డినేటర్ సి.హెచ్. సాగర్, ఇతర అధికారులు మహిళలు పాల్గొన్నారు.

## తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధీశాలి ఎన్టీఆర్

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం, మే 28 (తెలంగాణ వాణి)**



సినిమా, రాజకీయ రంగాల్లో తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధీశాలి ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన రూ. 2 కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలు చారిత్రాత్మకమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు గురువారం పాతకొత్తగూడెంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కలిసి అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు. నాడు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తుచేశారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లుగా భావించి పనిచేసిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, రామారావు, భవానీప్రసాద్, సాంబిరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

- **600 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం**
- **రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు**
- **జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రకటన**

**కరీంనగర్:మే 28 (తెలంగాణ వాణి ప్రతినిది)**



అకాల వర్షాల తో తడిసిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామ ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుం దని,రైతులు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు స్వీకరిం చేలా ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. అకాల వర్షాల కారణంగా జిల్లాలో తడిసిన సుమారు 600 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసి మండలాల వారీగా బాయిల్డ్ రైస్ మిల్లుల కు తరలించినట్లు వెల్లడించా రు.కరీంనగర్ మండలంలోని పాక్స్ కరీంనగర్ కేంద్రంలో 600 క్వింటాళు ,,గంగాధర మండలంలోని పాక్స్ గంగాధరలో 1200 క్వింటాళ్లు, లక్ష్మీదేవిపల్లిలో 400 క్వింటాళ్లు,చెర్లపల్లి (ఎన్)లో 400 క్వింటాళ్లు,ర్యాలపల్లిలో 320 క్వింటాళు ,,కొండయ్య పల్లిలో 200 క్వింటాళ్లు,వెంకటాయిపల్లిలో 160 క్వింటాళ్లు, మంగపేటలో 120 క్వింటాళ్లు, మధురానగర్‌లో 40 క్వింటాళు ,,నర్సింహులపల్లి లో 240 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి నట్లు తెలిపారు. అదేవిధంగా చొప్పదండి మండలంలోని పాక్స్ చొప్ప దండి కేంద్రంలో 800 క్వింటాళ్లు,రామడుగు మండలంలోని తిర్మలాపూర్‌లో 1230 క్వింటాళ్లు, గన్నేరువరం మండలంలో 290 క్వింటాళ్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో రెండు లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు రూ.488.52 కోట్లను ఇప్పటికే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం వేగవంతంగా కొనసాగిస్తు న్నట్లు తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేశామని, కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసర మైన అన్ని ఏర్పాట్లు చేపట్టిన ట్లు పేర్కొన్నారు.ధాన్యం, మొక్కజొన్న నిల్వ,రవాణా, హమాలీ,ఆన్‌లైన్ నమోదు అంశాల్లో ఎటువంటి ఆటం కాలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.గన్ని బ్యాగులు, హమాలీలు,లారీల కొరత లేకుండా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో గణనీయ స్థాయిలో కొనుగోళ్లు పూర్త య్యాయని,మిగిలిన ప్రక్రియను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందించి నట్లు పేర్కొన్నారు.మండల స్థాయి అధికారులు నిరంత రం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ రైతులకు తక్షణ సహాయం అందిస్తున్నారని తెలిపారు.రైతులు తమ పంటను నిర్భయంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.115 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసి వేశామని పేర్కొన్నారు. మిగిలిన కేంద్రాల్లోనూ కొనుగోలు మరింత వేగవంతం చేసి త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

# ధాన్యం నిల్వలు వెంటనే గోదాములకు తరలించాలి

- **రైస్ మిల్లుల్లో అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి**
- **రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా**

**చూడాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, మే:28(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను గడువులోగా పూర్తి చేసి, నిల్వలను వెంటనే గోదాములకు తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు తీరును, నిల్వల పరిస్థితిని, రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, ఇంకా ఎంత కొనుగోలు చేయాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేపడతామని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యపు సంచులను ఎప్పటికప్పుడు గోదాములకు, రైస్ మిల్లులకు తరలించేందుకు తగినన్ని లారీలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



లారీల కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అర్లీ కె శ్రీ ఆంజనేయ స్వామి రైస్ మిల్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. రైస్ మిల్లుల సామర్థ్యం, ఇప్పటివరకు దిగుమతి అయిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే వాహనాలు నిలిచిపోకుండా వెంట వెంటనే అన్‌లోడింగ్ పూర్తి చేసి తిరిగి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అవసరమైతే అదనపు హమాలీలను నియమించుకోవాలని మిల్లుల నిర్వాహకులకు తెలిపారు. అలాగే మిల్లుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరి, మొక్కజొన్న, జొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేసి గడువులోగా కొనుగోళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ధాన్యం నిల్వలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గడువులోగా నిల్వలను గోదాములకు తరలించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ధాన్యం మెట్రిక్ టన్నుల వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పెంచికల్‌పాడు గ్రామంలో ఐదెకరాల ప్రభుత్వ స్థలం ఉందని గ్రామస్తులు, స్థానిక సర్పంచ్ తెలియజేయడంతో అక్కడ గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, కుంటాల తహసిల్దార్ కమల్ సింగ్, ఎంపీడీవో అల్లాడి వనజ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 1.50 కోట్లతో చింతల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు

- **చెరువును మరింత ఆధునీకరించి, సుందరంగా తీర్చిదిద్దుతాం**
- **ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**చుంచుపల్లి, మే 28 (తెలంగాణ వాణి)**
చుంచుపల్లి మండల, విద్యానగర్ పంచాయతీ పరిధిలోని చింతల చెరువు చుట్టూ రూ.1.50కోట్లతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపి అనుమతులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ఆయన చింతల చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల చెరువును మరింత ఆధునీకరించి, అద్భుతంగా సుందరీకరిస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. స్థానికులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, సర్పంచి శాంతి శ్రీ, భాగం నాగమణి, మాధవరావు, తాటి కృష్ణవేణి, ఏపూరి కృష్ణమూర్తి, కె రామారావు, కృష్ణ, నర్సింహారావు, సురేష్, గంగయ్య, భద్రం, ప్రసాద్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# చిట్టి రామవరంలో ఘనంగా 'ప్రజా పాలన ప్రణాళిక' మహిళా వారోత్సవాలు

- **అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులతో వంటల కార్యక్రమం**
- **పోషకాలపై అవగాహన కల్పించిన సూపర్‌వైజర్ పార్వతి**

**కొత్తగూడెం, మే 28 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం సెక్టార్లోగల చిట్టి రామవరం అంగన్‌వాడీ కేంద్రంలో 99వ రోజుల "ప్రజా పాలన ప్రణాళిక" మహిళా వారోత్సవాలు ఇటీవల అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామవరం సెక్టార్ సూపర్‌వైజర్ పార్వతి హాజరయ్యారు. మహిళా వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలతో కలిసి ప్రత్యేకంగా వంటల కార్యక్రమాన్ని (కుకింగ్ ప్రోగ్రామ్) నిర్వహించారు. గర్భధారణ సమయంలో ఎలాంటి పౌష్టికాహారం



తీసుకోవాలో ప్రత్యక్షంగా వివరించడానికే ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పార్వతి మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దైనందిన జీవితంలో స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు మరియు పోషకాలతో కూడిన ఆహారాన్ని భాగం చేసుకోవాలని ఆమె తల్లులకు అవగాహన కల్పించారు. ?అనంతరం కేంద్రానికి వచ్చిన తల్లులందరితో పిల్లల ఆరోగ్యం, సంరక్షణ సరైన పోషణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామవరం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, గర్భిణులు, బాలింతలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రంలో మధిరను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం.. డిప్యూటీ సీఎం

మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఆలయ పునర్నిర్మాణ పనులకు వరుసగా శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఎర్రుపాలెం మండలం గోసవీడు రామన్నపాలెంలో 2 కోట్ల 80 లక్షలతో గోసవీడు నుంచి రామకృష్ణాపురం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 35 లక్షలతో గోసవీడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 2 కోట్లతో రామన్నపాలెం నుండి కట్లేరు చెరువు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇనగాలిలో 6 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సైదెల్లిపురం వరకు, 3 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సిద్ధినేని గూడెం వరకు నిర్మించనున్న బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 31 లక్షలతో ఇనగాలి ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ములుగుమాడులో కోటి 29 లక్షలతో చేపట్టిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, ములుగుమాడు నుంచి నాగవరప్పాడు వరకు 3 కోట్ల 75 లక్షలతో, ములుగు మాడు నుంచి సైదేల్లిపురం వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ములుగుమాడు ఎస్సీ కాలనీలో 63 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.తక్కెళ్ళపాడులో 4 కోట్ల 50 లక్షలతో తక్కెళ్ళపాడు నుండి మధిర ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 69 లక్షలతో తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెద్ద గోపవరం లో 132/33 కేవీ ఎర్రుపాలెం సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, జమలాపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ..



## సిపిఐ పార్టీకి షాక్

**సొంతగూటికి చేరుకున్న జామ్లాతండా 4వ వార్డు మెంబర్ మాలోత్ సుజాతబాయి, మాలోత్ రమేష్ దంపతులు**

**కొత్తగూడెం, మే 28 (తెలంగాణ వాణి)**
రెండు రోజుల క్రితం సిపిఐ పార్టీలో చేరిన సుజాతనగర్ మండలం, జామ్లాతండా పంచాయతీ 4వ వార్డు మెంబర్ మాలోత్ సుజాతబాయి, మాలోత్ రమేష్ దంపతులు తిరిగి సొంత పార్టీ కాంగ్రెస్ లో చేరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సమక్షంలో పార్టీలో చేరిన సుజాత బాయి, రమేష్ దంపతులు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరారు. వ్యక్తిగత కారణాలతో పార్టీని విడినప్పటికి తిరిగి మాతృసంస్థ కాంగ్రెస్ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్టు వార్డు మెంబర్ దంపతులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ , సోసైటీ చైర్మన్ మండే హనుమంత్ రావు, నాయకులు లింగం పిచ్చి రెడ్డి, జామ్లతండా సర్పంచ్ నునవత్ శారద, సింగభూపాలెం సర్పంచ్ వెంకన్న, కార్పొరేటర్ కనుకుంట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సంతోష్, చీమటం నాగేశ్వరావు, దామెర్ల సర్వేశ్వర్ రావు మరియు పాల్గొన్నారు.

# ఎయిరిండియా సర్వీసుల కోత




**హైదరాబాద్:** జులై, ఆగస్టు నెలల్లో ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించాలనుకునే ప్రయాణికులకు కొన్ని మార్గాల్లో ఎంపికలు తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో మార్పులు చేసిన సంస్థ, ఇప్పుడు దేశీయ విమానాల సంఖ్యను కూడా తగ్గించే నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న విమాన ఇంధన ధరల ప్రభావం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విమానయాన వర్గాలు చెబుతున్నాయి. జులై, ఆగస్టు నెలల్లో దేశీయ విమాన సర్వీసులను 15 నుంచి 20 శాతం వరకు తగ్గించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఏ మార్గాన్ని పూర్తిగా రద్దు చేయకుండా కేవలం విమానాల రాకపోకల సంఖ్యను మాత్రమే తగ్గించాలని సంస్థ భావిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల కొన్ని మార్గాల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉండే విమానాల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఈ మార్పులు పూర్తిగా తాత్కాలికమని సంస్థ ప్రతినిధులు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాత పాత షెడ్యూల్ ప్రకారం సేవలను మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నట్లు సమాచారం. అలాగే షెడ్యూల్ మార్పుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే ప్రయాణికులకు ప్రత్యామ్నాయ సౌకర్యాలు కూడా అందించనున్నట్లు సంస్థ తెలిపింది. ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి ప్రత్యామ్నాయ విమానాల్లో సీట్లు కేటాయించడం, అదనపు రుసుము లేకుండా ప్రయాణ తేదీలను మార్చుకునే అవకాశం ఇవ్వడం లేదా పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించే సదుపాయం కల్పించనున్నట్లు వెల్లడించింది. రాబోయే రెండు నెలల్లో ప్రయాణించేవారు ముందుగానే తమ విమాన షెడ్యూల్ వివరాలను పరిశీలించుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# బంగారం, వెండి స్థిరం



**హైదరాబాద్:** అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిణామాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ బంగారం, వెండి ధరలు ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వాటాల మార్కెట్లు, కరెన్సీ మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నా విలువైన లోహాలకు మాత్రం డిమాండ్ కొనసాగుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. తాజా వివరాల ప్రకారం హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,58,880గా కొనసాగుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,45,640గా నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,59,030గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,45,790గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కిలో వెండి ధర రూ.2,94,900గా నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.2,84,900గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,94,900గా ఉండగా, బెంగళూరులో కిలో వెండి ధర రూ.2,84,900గా నమోదైంది. బంగారం, వెండి ధరలు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, డిమాండ్, కరెన్సీ మార్పుల ఆధారంగా ఎప్పటికప్పుడు మారే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# బైజూస్ వ్యవస్థాపకుడికి షాక్



**హైదరాబాద్ :** ఒకప్పుడు దేశంలో అత్యంత వేగంగా ఎదిగిన విద్యా సాంకేతిక సంస్థగా గుర్తింపు పొందిన బైజూస్ ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక, న్యాయపరమైన సమస్యలను ఎదుర్కొంటోంది. ఒకప్పుడు కోట్లాది విద్యార్థులకు ఆన్‌లైన్ విద్యను అందిస్తూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆకర్షించిన ఈ సంస్థ ఇప్పుడు వివాదాలతో వార్తల్లో నిలుస్తోంది. కంపెనీ అత్యున్నత స్థాయిలో ఉన్న సమయంలో దాని విలువ భారీ స్థాయికి చేరుకుంది. వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్ కూడా దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తాజా సమాచారం ప్రకారం సింగపూర్ న్యాయస్థానం ఆస్తులకు సంబంధించిన కోర్టు ఆదేశాలను పాటించలేదనే కారణంతో బైజూ రవీంద్రన్‌కు కోర్టు ధిక్కరణ కేసులో ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు సమాచారం. విద్యా రంగంలో వేగంగా ఎదిగిన ఈ సంస్థ తరువాత పలు కంపెనీల కొనుగోళ్లు, విస్తరణ ప్రణాళికలు చేపట్టింది. ప్రపంచవ్యాప్తంగా విస్తరణ కోసం భారీ మొత్తంలో రుణాలు కూడా తీసుకుంది. అయితే కాలక్రమంలో ఆర్థిక నిర్వహణ, పారదర్శకత, రుణాల చెల్లింపులపై ప్రశ్నలు తలెత్తడంతో పరిస్థితులు సంక్లిష్టంగా మారాయి. అమెరికా, సింగపూర్ వంటి దేశాల్లో పలు న్యాయపరమైన వివాదాలు కొనసాగుతున్నాయి. భారీ రుణాలు, పెరిగిన నష్టాలు, ఆలస్యమైన ఆర్థిక నివేదికలు సంస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టినట్లు తెలుస్తోంది.

ఒకప్పుడు వేగవంతమైన ఎదుగుదలకు ప్రతీకగా నిలిచిన ఈ సంస్థ ప్రస్తుతం న్యాయ, ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటూ చర్చనీయాంశంగా మారింది.

# ఉద్యోగులకు భారీ బోనస్




**హైదరాబాద్ :** కృత్రిమ మేధస్సు రంగంలో పెరుగుతున్న అవకాశాల కారణంగా సాంకేతిక రంగ సంస్థలు భారీ లాభాలు నమోదు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ సంస్థ తన సెమీకండక్టర్ విభాగం ద్వారా వచ్చిన లాభాలను ఉద్యోగులతో పంచుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇటీవల త్రైమాసిక కాలంలో సంస్థ ఆదాయం భారీగా పెరగడంతో ఉద్యోగులకు భారీ బోనస్‌లు ప్రకటించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం చిప్ విభాగానికి చెందిన ఒక్కో ఉద్యోగికి దాదాపు రూ.3.3 కోట్ల వరకు బోనస్ అందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ కారణంగా ఈ విభాగానికి అధిక ఆదాయం వచ్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు సేవలు, సర్వర్లు, సమాచార నిల్వ కేంద్రాలు, అధిక సామర్థ్య జ్ఞాపక చిప్‌లకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. ఈ కారణంగా కంపెనీకి భారీ లాభాలు వచ్చినట్లు సమాచారం. అలాగే లాభాల్లో వాటా కోరుతూ ఉద్యోగులు కూడా తమ డిమాండ్లు వినిపించినట్లు తెలుస్తోంది. దీంతో సంస్థ యాజమాన్యం ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు 78 వేల మంది ఉద్యోగులకు సంస్థ లాభాల్లో శాతం మేర బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదనంగా ఇప్పటికే అమల్లో ఉన్న ప్రోత్సాహక పథకాలను కూడా కొనసాగించనున్నట్లు సమాచారం. అయితే ఇతర విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు తక్కువ స్థాయిలో బోనస్ లభించే అవకాశం ఉన్నట్లు పరిశ్రమ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఆదాయం పెరిగినా.. ఆందోళనలో ఖజానా



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఖజానాకు వస్తున్న ఆదాయంలో వృద్ధి నమోదైనప్పటికీ, పెరుగుతున్న ఖర్చులతో పోలిస్తే రాబడి ఆశించిన స్థాయిలో పెరగడం లేదని ఆర్థిక శాఖ లెక్కలు సూచిస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ఏడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరాంతానికి రాష్ట్రానికి వివిధ మార్గాల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం రూ.5,45,085.89 కోట్లుగా నమోదైనట్లు సమాచారం. అయితే బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంచనాలు, వాస్తవంగా వచ్చిన ఆదాయం మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తున్నట్లు వెల్లడైంది. అంచనాలకు తగ్గట్టుగా ఆదాయం రాకపోవడంతో రాష్ట్రం అధికంగా అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఆదాయంలో పన్నుల ద్వారా వచ్చే ఆదాయమే ప్రధాన వనరుగా కొనసాగుతోంది. అయితే ఆర్థిక కార్యకలాపాలు మందగించడం వల్ల ఆశించిన స్థాయిలో ఆదాయం పెరగడం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగం, స్థిరాస్తి రంగం బలపడితే రిజిస్ట్రేషన్లు, వస్తు సేవల పన్ను, విక్రయ పన్ను తదితర మార్గాల్లో ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. గత కొన్నేళ్లలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల విభాగం ద్వారా వచ్చిన ఆదాయంలో తగ్గుదల కనిపించినట్లు ఆర్థిక వివరాలు తెలియజేస్తున్నాయి. అలాగే పన్నుల ఆదాయంలో కూడా అంచనాలకు తగ్గట్టుగా వసూళ్లు జరగలేదని తెలుస్తోంది. పన్నేతర ఆదాయం, కేంద్రం నుంచి వచ్చిన ఆర్థిక సహాయ నిధులు కలిపి కూడా రాష్ట్ర ఖజానాకు గణనీయమైన ఆదాయం సమకూరినట్లు సమాచారం. మొత్తంగా పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, కేంద్ర సహాయ నిధులు కలిపి రాష్ట్రానికి రూ.5,45,085.89 కోట్ల ఆదాయం లభించినట్లు వెల్లడైంది.

అయితే ఆదాయం పెరుగుతున్నప్పటికీ వ్యయాలు కూడా వేగంగా పెరుగుతుండటంతో భవిష్యత్తులో ఆర్థిక నిర్వహణ కీలకంగా మారే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వాట్సప్‌లో కొత్త సేవ?




**హైదరాబాద్ :** ప్రముఖ సందేశాల వేదిక వాట్సప్ వినియోగదారులకు కొత్త సేవ అందుబాటులోకి వచ్చిందనే వార్తలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. వినియోగదారులకు అదనపు సౌకర్యాలు అందించేందుకు చందా ఆధారిత సేవను ప్రవేశపెట్టినట్లు సమాచారం. ఈ కొత్త విధానం ద్వారా పలు ప్రత్యేక సదుపాయాలు పొందే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. చందా తీసుకున్న వినియోగదారులకు అనేక అదనపు ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉంటాయని సమాచారం. యాప్ రూపాన్ని మార్చుకునేందుకు పలు ఆకర్షణీయ ఎంపికలు, ప్రత్యేక గుర్తులు, సందేశాలకు వ్యక్తిగత శబ్దాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది. అలాగే ప్రతి చాట్‌కు ప్రత్యేక ధ్వనులను ఎంపిక చేసుకోవడం, కృత్రిమ మేధస్సు ఆధారిత గుర్తులు, ప్రత్యేక చాట్ జాబితా వంటి సదుపాయాలు కూడా అందుబాటులో ఉండే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సేవను ఉపయోగించుకోవాలనుకునే వారు స్వచ్ఛందంగా మాత్రమే చందా తీసుకోవచ్చని చెబుతున్నారు. సాధారణ వినియోగదారులపై దీని ప్రభావం ఉండదని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉచిత సేవలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొంటున్నారు. అయితే ఇలాంటి కొత్త సేవలకు సంబంధించిన అధికారిక వివరాలను వినియోగదారులు సంస్థ ప్రకటించిన సమాచారంతో నిర్ధారించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.




# కొత్త జియో ఓటీటీ పాస్ విడుదల

**హైదరాబాద్ :** తక్కువ ధరలో వినియోగదారులకు మెరుగైన వినోద సేవలను అందించే లక్ష్యంతో జియో కొత్త ఓటీటీ పాస్‌ను విడుదల చేసింది. ఒకే రీఛార్జ్ ద్వారా మొబైల్ కనెక్టివిటీతో పాటు పలు వినోద సేవలను అందించే విధంగా 28 రోజుల కాలపరిమితితో ఈ కొత్త ప్యాక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సరికొత్త ప్యాక్‌ను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో వినియోగదారులు పొందవచ్చని సమాచారం. అయితే ఈ ప్యాక్‌ను వినియోగించుకోవాలంటే వినియోగదారుల మొబైల్‌లో ఇప్పటికే అమల్లో ఉన్న ప్రాథమిక రీఛార్జ్ ప్యాక్ తప్పనిసరిగా ఉండాలని కంపెనీ తెలిపింది. ఈ కొత్త ప్యాక్ ద్వారా వినియోగదారులకు మొత్తం 15 ప్రీమియం వినోద వేదికల సేవలు లభించనున్నాయి. ఇందులో ప్రముఖ వీడియో వేదికలు, క్రీడా ప్రసారాలు, ప్రత్యేక చిత్రాలు, ధారావాహికలు, అంతర్జాతీయ చిత్రాల సేవలు అందుబాటులో ఉండనున్నట్లు సమాచారం. అలాగే జియో టీవీ ద్వారా వినియోగదారులు 1,000కు పైగా ప్రత్యక్ష ప్రసార టెలివిజన్ ఛానళ్లను వీక్షించే అవకాశం కూడా పొందనున్నారు. వీటిలో 150కు పైగా చెల్లింపు ఆధారిత ఛానళ్లు కూడా అందుబాటులో ఉంటాయని తెలుస్తోంది. తక్కువ ధరలో ఎక్కువ వినోదాన్ని అందించే లక్ష్యంతో ఈ కొత్త ప్యాక్‌ను తీసుకొచ్చినట్లు సమాచారం. దీనిపై వినియోగదారుల్లో ఆసక్తి నెలకొంది.

# క్రెడిట్ కార్డు నగదు జాగ్రత్త

**హైదరాబాద్ :** ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో క్రెడిట్ కార్డుల వినియోగం గణనీయంగా పెరిగింది. అత్యవసర పరిస్థితుల్లో లేదా నగదు కొరత ఏర్పడినప్పుడు చాలా మంది క్రెడిట్ కార్డులను ఏటీఎం కేంద్రాల్లో ఉపయోగించి నగదు తీసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియ వల్ల ఎదురయ్యే ఆర్థిక ప్రభావాల గురించి చాలామందికి పూర్తి అవగాహన ఉండదు. సాధారణంగా క్రెడిట్ కార్డు ద్వారా కొనుగోళ్లు చేసినప్పుడు బ్యాంకులు కొంతకాలం వరకు వడ్డీ లేకుండా చెల్లింపు సౌకర్యాన్ని కల్పిస్తాయి. కానీ అదే కార్డును ఉపయోగించి ఏటీఎం నుంచి నగదు తీసుకున్న వెంటనే ఆ సౌకర్యం నిలిచిపోతుంది. నగదు తీసుకున్న మొదటి రోజు నుంచే వడ్డీ లెక్కింపు ప్రారంభమవుతుంది. అంతేకాకుండా ఈ నగదు ఉపసంహరణలపై బ్యాంకులు సాధారణ రుణాలతో పోలిస్తే అధిక వడ్డీ రేట్లను అమలు చేస్తాయి. కొన్ని సందర్భాల్లో వార్షికంగా అధిక స్థాయిలో వడ్డీ విధించే అవకాశం కూడా ఉంటుంది. దీనితో పాటు నగదు ఉపసంహరణ రుసుము పేరిట అదనపు చార్జీలు కూడా వసూలు చేస్తారు. ప్రతి లావాదేవీపై నిర్దిష్ట రుసుము లేదా ఉపసంహరించిన మొత్తంలో కొంత శాతం వసూలు చేసే అవకాశం ఉంది. అదనంగా ఈ సేవలపై పన్నులు కూడా వర్తిస్తాయి. ఫలితంగా తక్కువ మొత్తం కోసం తీసుకున్న నగదు కూడా తరువాత భారీ ఆర్థిక భారంగా మారే ప్రమాదం ఉంటుంది. అందుకే అత్యవసర పరిస్థితులు మినహా క్రెడిట్ కార్డు ద్వారా ఏటీఎం కేంద్రాల నుంచి నగదు తీసుకోవడాన్ని వీలైనంత వరకు నివారించాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.





# నమిత వ్యాఖ్యలు వైరల్

తన అందం, అభినయంతో దక్షిణాది ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి నమిత ప్రస్తుతం సినిమాలకు దూరంగా కుటుంబ జీవితాన్ని గడుపుతున్నారు. అయితే గతంలో ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చకు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రముఖ కార్యక్రమంలో పాల్గొన్న అనుభవాలు, సామాజిక మాధ్యమాల్లో ఎదురైన వ్యక్తిగత విమర్శల గురించి ఆమె చెప్పిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ప్రముఖ వినోద కార్యక్రమంలో పాల్గొన్న అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, ఆ కార్యక్రమంలో పాల్గొనే వారికి ప్రధానంగా రెండు మార్గాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఒకటి నిజాయితీగా, సహజంగా ఉండటం అని పేర్కొన్నారు. అయితే ఆ మార్గాన్ని ఎంచుకుంటే విమర్శలు, అవమానాలు, వ్యక్తిగత దాడులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. మరోవైపు ప్రేక్షకులు ఏమి చూడాలనుకుంటున్నారో అదే చూపిస్తూ భావోద్వేగాలు లేదా ఇతర అంశాలతో వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేయవచ్చని అన్నారు. కానీ అది కొంతవరకు నటనతో కూడుకున్నదని ఆమె అభిప్రాయపడ్డారు. తన వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ తనకు దగ్గరైన వ్యక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటే తాను మౌనంగా ఉండనని స్పష్టం చేశారు. తన కోసం మాత్రమే కాదు, కుటుంబ సభ్యులు, స్నేహితుల కోసం కూడా నిలబడతానని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఎదురైన విమర్శల గురించి మాట్లాడుతూ కొన్ని వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని వెల్లడించారు. మొదట్లో అలాంటి వ్యాఖ్యలను చూసి మానసికంగా చాలా ఇబ్బంది పడ్డానని చెప్పారు. తన భర్త కూడా వ్యాఖ్యలను నిలిపివేయాలని సూచించారని తెలిపారు. అయితే తరువాత పరిస్థితిని ధైర్యంగా ఎదు-ర్కోవాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం లేదని భావించానని పేర్కొన్నారు. కొందరికి తన వైపు వివరించే ప్రయత్నం చేశానని, కొందరు అర్థం చేసుకున్నారని, మరికొందరు అర్థం చేసుకోలేదని చెప్పారు. అలాగే సామాజిక మాధ్యమాల్లో కొందరు చేసే వ్యక్తిగత వ్యాఖ్యలు చాలా బాధాకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు.



# హెబ్బా ఎదురు చూపులు



చిత్ర పరిశ్రమలో ఎంతో మంది కథానాయికలు వస్తుంటారు, వెళ్తుంటారు. కొందరు ఒక్క చిత్రంతోనే ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదిస్తే, మరికొందరు ప్రతిభ ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేక వెనుకబడిపోతుంటారు. అలాంటి నటీమణుల్లో హెబ్బా పటేల్ కూడా ఒకరుగా చెప్పవచ్చు. హెబ్బా పటేల్ తెలుగులో తన తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె తక్కువ సమయంలోనే ప్రత్యేక అభిమాన వర్గాన్ని సంపాదించుకున్నారు. తరువాత కుమారి 21 ఎఫ్ చిత్రంతో ఒక్కసారిగా భారీ గుర్తింపు దక్కించుకుని యువ ప్రేక్షకుల్లో ప్రత్యేక క్రేజ్ సంపాదించారు. ఆ చిత్రం ఘన విజయం సాధించిన తర్వాత వరుసగా పలు చిత్రాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోయారు. మొత్తం పన్నెండు చిత్రాల్లో నటించినా అందులో కొద్ది చిత్రాలే విజయాన్ని అందుకున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. తరువాత అవకాశాలు క్రమంగా తగ్గడంతో ప్రత్యేక గీతాల్లో కూడా కనిపించారు. అయితే వాటి ద్వారా కూడా పెద్దగా గుర్తింపు రాలేదని చెబుతున్నారు. ఇటీవల ఓదెల 2 చిత్రంలో కూడా ఆమె కనిపించారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ తన కొత్త చిత్రాలు, ఫోటోల ద్వారా అభిమానులతో నిరంతరం మమేకమవుతున్నారు. మంచి అవకాశం దొరికితే మరోసారి బలమైన పునరాగమనం చేయాలని ఆమె అభిమానులు ఆశిస్తున్నారు.

# జపాన్‌లో పెద్ది లేనట్లే!



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన పాన్ ఇండియా స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్దిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని ఆసక్తిగా ఎదురుచూస్తున్న జపాన్ అభిమానులకు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. మొదట్లో చిత్రబృందం పెద్ది సినిమాను భారతదేశంతో పాటు జపాన్‌లో కూడా అదే రోజున విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఆర్ఆర్ఆర్ సినిమా జపాన్‌లో భారీ విజయం సాధించడంతో అక్కడ రామ్‌చరణ్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ సినిమా ద్వారా ఆయన నటనకు జపాన్ ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించింది. దీంతో పెద్ది సినిమాను కూడా జపాన్‌లో ఒకేసారి విడుదల చేస్తే మంచి స్పందన వస్తుందని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. జపాన్ అభిమానులు కూడా ఈ వార్తతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. అయితే విడుదలకు కొద్ది రోజుల ముందు చిత్రబృందం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కొన్ని అనివార్య కారణాల వల్ల జపాన్‌లో పెద్ది సేమ్ డే రిలీజ్‌ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. దీంతో జూన్ 4న సినిమా అక్కడ విడుదల కాన్సిలైంది. అలాగే అక్కడ నివసిస్తున్న భారతీయ ప్రేక్షకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ అదే రోజు విడుదల జరిగి ఉంటే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద భారీ స్థాయిలో కలెక్షన్లు నమోదు అయ్యే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# చిన్నప్పటి కల నిజమైంది

**కమల్ ఆశీస్సులతో భాగ్యశ్రీ భావోద్వేగం! ■ శివకార్తికేయన్ 'సెయాన'పై పెరుగుతున్న అంచనాలు**

కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం 'సెయాన'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. విశ్వనటుడు కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే తాజాగా కమల్ హాసన్‌ను కలిశారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ భావోద్వేగ పోస్ట్ చేశారు. "డియర్ కమల్ హాసన్ సర్.. చిన్నప్పటి నుంచి మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇప్పుడు అదే చిన్న అమ్మాయి మీ సినిమాలో నటిస్తోంది. మీరు నా తలపై చేయి వేసి ఆశీర్వదించిన ఆ క్షణాలను మాటల్లో చెప్పలేను. మీరు గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నా" అంటూ భాగ్యశ్రీ చేసిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'అమరన్' విజయానంతరం శివకార్తికేయన్ కమల్ హాసన్ నిర్మాణ సంస్థలో చేస్తున్న రెండో చిత్రం ఇదే కావడం విశేషం. దర్శకుడు శివకుమార్ మురుగేశన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో కుటుంబ భావోద్వేగాలు, మాస్ యాక్షన్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాను అక్టోబరులో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం. ప్రస్తుతం కమల్-భాగ్యశ్రీ ఫొటోలు, ఆమె చేసిన పోస్ట్ సినీ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి.



# మహేష్‌తో నయన్ కోరిక

దక్షిణాది చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న నయనతార తన అందం, అభినయంతో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి భారీ అభిమాన వర్గాన్ని ఏర్పరచుకున్నారు. యువ కథానాయకులతో పాటు సీనియర్ నటులతో కూడా కలిసి నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలోని పలువురు అగ్ర నటులతో నయనతార ఇప్పటికే తెర పంచుకున్నారు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్ వంటి పలువురు ప్రముఖ నటులతో కలిసి విజయవంతమైన చిత్రాల్లో నటించారు. అయితే సూపర్ స్టార్ మహేష్ బాబుతో మాత్రం ఇప్పటి వరకు ఒక్క సినిమాలో కూడా కలిసి కనిపించలేదు. మహేష్ బాబు, నయనతార కలయికలో చిత్రం రావడానికి గతంలో కొన్ని సందర్భాల్లో చర్చలు జరిగినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరిగింది. అయితే ఆ సమయంలో ఇతర చిత్రాలతో బిజీగా ఉండటం వల్ల కొన్ని అవకాశాలు ముందుకు వెళ్లలేదని సమాచారం. అలాగే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం కూడా మరో కారణమై ఉండొచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన నయనతార, మహేష్ బాబుతో కలిసి నటించే అవకాశం ఇప్పటి వరకు రాలేదని తెలిపారు. ఒకవేళ అవకాశం వస్తే తప్పకుండా నటిస్తానని ఆమె చెప్పినట్లు సమాచారం. ఈ ఇద్దరి కలయిక ఎప్పుడు తెరపై కనిపిస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# సమ్మర్ హాలిడేస్ టీజర్ విడుదల

ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'తో అందరికీ చేరువయ్యాడు నటుడు రోహన్. ఈ సమ్మర్‌లో మరోసారి నవ్వులు పంచేందుకు వచ్చేశాడు. రోహన్, అరుణ్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సమ్మర్ హాలీడేస్'. శ్రీకర్ నాయన్ తెరకెక్కిస్తున్నారు. జయసుధ, వాసుకీ ఆనంద్, రాజీవ్ కనకాల కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం పంచుకుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com